**Saturday, October 23, 2010**

**Casa..Paradiso!**
Publication: Surya, Edition: Hyderabad, Supplement: Colours, Journalist: Bureau, Page No: II, Location: Top-Right, Width(cms): 24, Height(cms): 18, Size(sq.cms): 432

# కాసా..ప్యారాడిసో!

- హైదరాబాద్‌లో లోధా గ్రూప్ నూతన వెంచర్
- అందుబాటు ధరల్లో లగ్జరీ హోమ్స్
- టార్గెట్ గ్రూప్ ఉన్నత మధ్యతరగతి
- భాగ్యనగరం వెలిగేలా ప్రాజెక్టు
- సకల వసతులతో సమగ్ర టౌన్‌షిప్



లోధా గ్రూప్... భారతదేశ రియల్‌ఎస్టేట్ రంగంలో ప్రఖ్యాతి గాంచిన ఈ గ్రూప్ ఇప్పుడు హైదరాబాద్‌లో తన నూతన వెంచర్ ఆరంభించింది. దేశంలో టాప్ 3 డెవలపర్స్‌లో ఒకటిగా ఉన్న లోధా గ్రూప్ ముంబైలో నెం.1గా నిలిచింది. ఒకప్పుడు విలాస ప్రాజెక్టులకే పరిమితమైన లోధా గ్రూప్ ఇటీవలి ఆర్థిక మాంద్యం నేపథ్యంలో మధ్యతరగతి వర్గంపై దృష్టి సారించింది. ఇందుకు కారణం లేకపోలేదు. ఆర్థిక మాంద్యం ప్రభావం సంపన్నులపై పడినంతగా మధ్యతరగతి ప్రజానీకంపై పడలేదు. దీంతో ఈ వర్గంపై మరీ ముఖ్యంగా ఉన్నత మధ్యతరగతి వర్గంపై దృష్టి సారించిన లోధా గ్రూప్ వారికి అందుబాటు ధరల్లో కాసా ప్రాజెక్టును ముంబైలో చేపట్టింది. అది ఘనవిజయం సాధించిన నేపథ్యంలో హైదరాబాద్‌లోనూ ఉన్నత మధ్యతరగతి వర్గాన్ని లక్ష్యంగా చేసుకొని కాసా ప్యారాడిసో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ ప్రాజెక్టును చేపట్టింది. లాంఛనంగా దీన్ని ఇటీవలే ప్రారంభించింది. గ్రూప్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ ఆర్.కార్తీక్, సేల్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ జైన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ప్రాజెక్ట్ విశిష్టతలు

- అమీర్‌పేట్, బేగంపేటకు చేరువలో సనత్‌నగర్‌లో ప్రాజెక్టు
- ఉన్నత మధ్యతరగతి వారికి అందుబాటు ధర
- 40,000 చ.మీ విస్తీర్ణంలో వెంచర్
- 1200, 1800 చ.అ. విస్తీర్ణంలో అపార్ట్‌మెంట్లు
- 2 బెడ్‌రూమ్, 3 బెడ్‌రూమ్ అపార్ట్‌మెంట్లు
- ఒక్కో దాని ధర రూ. 40-80 లక్షలు
- అంతర్జాతీయ స్థాయిని తలపించే మెరుగైన జీవనశైలి

ఈ సందర్భంగా లోధా గ్రూప్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ ఆర్ కార్తీక్ మాట్లాడుతూ, భద్రత, సదుపాయాలు, డబ్బుకు విలువ.... ఈ మూడు అంశాలతో రాజీ



పడకుండానే ఉన్నతస్థాయి జీవనాన్ని కోరుకునే ఉన్నత మధ్యతరగతి వర్గం ఆకాంక్షలను నెరవేర్చే రీతిలో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకొంటోందని అన్నారు. 18 నుంచి 22 నెలల వ్యవధిలో ఈ ప్రాజెక్ట్ పూర్తి కాగలదని తెలిపారు. ఐటీ రంగం భాగ్యనగర రియల్‌ఎస్టేట్ రంగ చరిత్రను మార్చివేసిందని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. స్పానిష్ భాషలో కాసా అంటే ఇల్లు అని అర్థం. ఇల్లు ఎలా ఉండాలో అన్న దానికి రూపమిస్తూ ఈ కాసా ప్రాజెక్టు రూపుదిద్దుకుంటోంది. నమూనా అపార్ట్‌మెంట్‌ను చూసిన వారికి ఇక అక్కడే ఉండిపోవాలనిపిస్తుంది అనడంలో సందేహం లేదు. స్విమ్మింగ్ పూల్స్, కాఫీ షాప్, క్రికెట్ పిచ్, మల్టీపర్పస్ కోర్ట్, లాంజ్, లైబ్రరీ లాంటి సదుపాయాలన్నీ ఈ టౌన్‌షిప్‌లో ఉంటాయి. వాస్తుకు అనుగుణంగా ఈ ప్రాజెక్ట్ నిర్మిస్తున్నట్లు కార్తీక్ చెప్పారు. మార్బుల్ ఫ్లోరింగ్, ఎయిర్ కండీషనింగ్, అంతర్జాతీయ స్థాయి ఫిట్టింగ్స్, లాండ్‌స్కేప్డ్ గార్డెన్స్, పెవిలియన్స్ లాంటి సదుపాయాలన్నీ ఈ అపార్ట్‌మెంట్‌లలో ఉంటాయి. తొలిదశలో 300 - 400 అపార్ట్‌మెంట్‌లను నిర్మిస్తున్నారు. 1980లో రూపుదిద్దుకున్న లోధా గ్రూప్ నాటి నుంచి నేటి వరకూ ప్రగతిపథంలో పయనిస్తూనే వచ్చింది. 1000 మందికి పైగా వృత్తినిపుణులు ఈ సంస్థలో పని చేస్తున్నారు. సంస్థ ప్రస్తుతం ముంబయి, చుట్టుపక్కల ప్రాంతాల్లో 38 ప్రాజెక్టుల్లో 29 మిలియన్ చ.అ. స్థలాన్ని వృద్ధి చేస్తోంది. 2009లో ఈ సంస్థ నెం.1 అన్‌లిస్టెడ్ డెవలపర్‌గా గుర్తింపు పొందింది. సంస్థ నిర్మించిన లోధా బెల్లిసిమో ప్రపంచంలోని టాప్ 1000 ల్యాండ్‌స్కేప్‌లలో ఒకటిగా గుర్తింపు పొందింది. ఇలాంటి గుర్తింపు పొందిన భారతీయ నిర్మాణం ఇది ఒక్కటే కావడం విశేషం. లోధా గోల్ఫ్ లింక్స్, 5వేల ఎకరాల్లో విస్తరించిన పాలవా సిటీ ఇవన్నీ ఈ సంస్థకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చాయి. బ్రాండెడ్ ఆఫీస్ స్పేస్ భావనను ఈ సంస్థ ప్రవేశపెట్టింది. కన్‌స్ట్రక్షన్ వరల్డ్ ఎంపిక చేసిన టాప్ 10 సంస్థల్లో లోధా కూడా ఒకటి. ఇది పలు ప్రఖ్యాత అవార్డులను పొందింది.



చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్
ఆర్ కార్తీక్